06ATP27_06ATP27.qxd 24-12-2025 PM 10:52 Page 1



## ప్రత్యేక ఆకర్షణగా వాజ్‌పేయి చిత్రపటం

రామగిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో చిత్రకళా ఉపాధ్యాయుడు శ్రీరాములు చిత్రీకరించిన మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటం ఆకర్షణగా నిలిచింది. బుధవారం వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రాన్ని నీటి రంగులతో ఉపాధ్యా యుడు అందంగా చిత్రీకరించారు. ఆయన దేశంలో సుపరిపాలన అందిండచమే కాక గొప్పకవి, రచయిత, అద్భుతమైన వక్త అని అందుకే ఆయన భారతరత్న అందుకున్నారని ఆయనను స్మరించుకున్నారు. ఆయన జయంతిని సుపరిపాలన దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది.


మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి చిత్రపటం

## సోమందేపల్లి లో జరుగు హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి


పాత్రికేయలను ఆహ్వానిస్తున్న హిందూ సంఘాల నాయకులు

సోమందేపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని హిందూ సోదరులు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని హిందూ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు బుధవారం హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు, పట్టణంలో పాత్రికేయులతోపాటు పలువురిని ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించడం జరిగింది ఈ నెల 26 న శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం లో సాయంత్రం 4 గంటలకు హిందూ సమ్మేళనం ,సనాతన ధర్మం అనుసరిస్తున్న హిందూ సోదరులు,గన్నవరం శ్రీ భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ కమలానంద స్వామి,చెన్నేకొత్తపల్లి శ్రీ కోన కాన్వాశ్రమము పీఠాధిపతి దత్తనందగిరి స్వామి హాజరవుతున్నారని తెలిపార. అందుకోసం అనేక సాంస్క ృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా సాంస్క ృతిక కార్యక్రమాల్లో పాల్గొనే వారు కూడా వచ్చి పాల్గొనవచ్చు అని తెలియజేశారు.

## 31న బహిరంగ ప్రజా వేదిక

బత్తలపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని 13 గ్రామపంచాయతీలలో ఉపాధి నిధులతో జరిగిన పనులపై ఈ నెల 31వ తేదీన ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఖబహిరంగ ప్రజా వేదిక ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని 13 పంచాయతీలలో 01042024 నుంచి 31032025 వరకు జరిగిన ఉపాధి నిధులతో జరిగిన పనులను 24112025 నుంచి 241220025 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి సామాజిక తనిఖీలో గుర్తించిన అంశములపై ప్రజా ప్రతినిధుల సమక్షంలో 31వ తేదీ బుధవారం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణంలో బహిరంగ ప్రజా వేదిక ఏర్పాటు చేసినట్లు వివరించారు. కావున ఈ సమావేశానికి మండలంలోని అందరు ప్రజా ప్రతినిదులు. సంబంధిత అధికారులు, ఉపాధి శ్రామికులు, సిబ్బంది హాజరుకావాలని ఆయన కోరారు.

## నేడు రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

అమరాపురం డిసెంబర్ 24 ప్రభాతవార్త


హాలుకూరు కాంతరాజు

మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలోని దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు జన్మదిన వేడుకలను గురువారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు హాలుకూరు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువ నాయకుడు రామమూర్తి, పంచాయతీ వైకాపా అధ్యక్షుడు నాగేంద్రప్ప, గంగాధర్, ప్రహల్లాద ,విజయ్ కుమార్, రంగస్వామి, మాజీ డీలర్ దివాకర్ తదితరులు తెలిపారు. కావున వైకాపా నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## 67వ నంబర్ జాతీయ రహదారిలో ముళ్లపొదల తొలగింపుకు శ్రీకారం

**-గడేకల్లు నుండి గుత్తి వరకు దాదాపు 52 కిలోమీటర్ల పొడవునా పనులు -మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మొదలైన ప్రమాదాల నివారణ చర్యలు**


రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన ముళ్ల పొదలను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో 67వ నంబరు జాతీయ రహదారిలో బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణకుగాను చర్యలు ప్రారంభమయ్యాయి. విడపనకల్లు మండలం గడేకల్లు రాష్ట్ర సరిహద్దు నుండి గుత్తి వరకు దాదాపు 52 కిలో మీటర్ల పొడవునా రహదారికి ఇరువైపుల పేరుకుపోయిన ముళ్ల పొదలను తొలగించి భూమిని చదును చేసే పనుల జేసీబీలతో చేపట్టారు. 67వ నంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా ఏపుగా ముళ్లచెట్లు పెరిగిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానిక ప్రజల విజ్ఞాపన మేరకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించారు. వెంటనే జాతీయ రహదారుల అధికారులతో మాట్లాడి రోడ్డుకు ఇరువైపులా ముళ్ల పొదలు తొలగింపు, సూచికల బోర్డుల ఏర్పాటు తదితర పనుల నిర్వహణగా దాదాపు కోటి రూపాయల నిధులు మంజూరు చేయించారు. ఈ క్రమంలోనే బుధవారం రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన ముళ్లపొదల తొలగింపు పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## కొత్తగా మరో ప్యాసింజర్ రైలు ప్రతిపాదన...

**గుంతకల్ నుండి మార్కాపూర్ రోడ్డుకు ప్యాసింజర్ రైలు మార్కాపూర్ రోడ్డు నుండి గుంతకల్‌కు ప్యాసింజర్ రైలు..**

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 24 ప్రభాత వార్త



గుంతకల్ రైల్వే డివిజన్ గుంతకల్ రైలు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నంద్యాల ఎం.పీ బైరెడ్డి శబరి కృషితో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు పార్లమెంట్లో చేసిన విన్నపానికి ప్యాసింజర్ రైలును మార్కాపూర్ రోడ్ గుంతకల్ మధ్య (నంద్యాల ద్వారా) ప్రయాణికుల రైలు సేవలు ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదన మేరకు, రైల్వే మంత్రిత్వ శాఖ గుంతకల్ – మార్కాపూర్ రోడ్ – గుంతకల్, మరియు గుంతకల్ నుండి మార్కాపూర్ రోడ్ కు (నంద్యాల ద్వారా) డైలీ ప్రయాణికుల రైలు సేవను ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈ రైలు సేవ త్వరలో ప్రారంభం కానుంది. రైలు నం. 57407 / 57408 – గుంతకల్ – మార్కాపూర్ రోడ్ – గుంతకల్ (డైలీ) ప్రయాణికుల రైలు నెంబర్. 57407 గుంతకల్ నుండి మార్కాపూర్ రోడ్ (డైలీ) గుంతకల్: రాత్రి 17:30కి బయలుదేరి నంద్యాల: రాత్రి 20:30 / 20:35 మార్కాపూర్ రోడ్: రాత్రి 23:30కి చేరుతుంది. అలాగే రైలు నెంబర్. 57408 మార్కాపూర్ రోడ్ నుండి గుంతకల్ (డైలీ) మార్కాపూర్ రోడ్ నుండి ఉదయం 04:30కి బయలుదేరి నంద్యాల కు ఉదయం 07:20 / 07:25 గుంతకల్ కు ఉదయం 10:30కి చేరుకుంటుంది. ఈ రైలు మధ్యలో నిలిచే స్టేషన్లు ఈ రైళ్లు రెండు దిశలలోనూ మద్దికెర, పెండేకల్లు, ధోన్, రంగాపురం, బేతంచర్ల, పాన్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమెట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగంబోట్ల కృష్ణాపురం, కంభం మరియు తర్లుపాడు స్టేషన్లలో ఆగనున్నది.

## కెజిబివిలో కెరీర్ ఎగ్జిబిషన్

గుమ్మఘట్ట డిసెంబర్ 24 ప్రభాతవార్త


కెరీర్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు,అధికారులు

మండల స్థాయిలో కెరీర్ ఎగ్జిబిషన్ మండల పరిధిలోని కేజీ బీవీ గుమ్మఘట్ట జూనియర్ కాలే జీలో బుధవారం ఘనంగా నిర్వ హించారు ఇందు లో విద్యార్థులు తమ కెరీర్ కు సంబంధించినటువంటి ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది ఇందులో మండల పరిధిలోని సుమారుగా 10 పాఠశాలల నుండి విద్యార్థులు అక్కడికి చేరి రావడం జరిగింది గుమ్మఘట్ట గోనబావి రంగ చేడు భూప సముద్రం కలుగోడు నేత్ర పల్లి పూలకుంట తాళ్లకేర వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎగ్జిబిషన్ నందు తమ కెరీర్ కు సంబంధించిన ప్రాజెక్టులను ప్రదర్శించడం ద్వారా ఐదు ప్రాజెక్టులను జిల్లా స్థాయికి నియామకం చేయడం జరిగినదని ఎంఈఓ 1 సోమశేఖర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ సోమశేఖర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ నిరంజన్ కేజీబీవీ ప్రిన్సిపాల్ షబానా బేగం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 19వ సామాజిక తనిఖీ ప్రారంభం

అమరాపురం డిసెంబర్ 24 ప్రభాతవార్త


ఎంపీడీవో రామారావు

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో 202425 ఆర్థిక సంవత్సరంలో భాగంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 19 వ సామాజిక తనిఖీ ప్రారంభం అయినాయని స్థానికఎంపీడీవో రామా రావు, ఏపీవో శివన్న తెలిపారు. వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధిహామీ పథకం మండలంలో మొత్తంపనుల సంఖ్య 805 ఈ పనులకు గాను ఖర్చు 7.11 కోట్లు, ఉపాధి హామీ శ్రామికుల వేతనం 5.29కోట్లు, పనులకు గాను మెటీరియల్ ఖర్చు 1.89కోట్లు ఖర్చులపై 19వ సామాజికతనిఖీ చేయుట అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో పనుల పరిశీలన మరియు వేతన పరిశీలన ప్రక్రియ ప్రారంభమైనట్లు మండల పరిషత్ ఎంపీడీవో రామారావు తెలిపారు. సామాజిక తనిఖీ చేయు కార్యక్రమంలో ఉపాధి హామీ లబ్ధి పొందిన ఆర్టికల్చర్ రైతులు గాని ఉపాధి హామీ శ్రామికులు తదితరులు సహకరించాలని వారు సూచించారు.

## క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైన చర్చిలు

బత్తలపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త


బత్తలపల్లిలో ఇంటిపై ఏర్పాటు చేసిన క్రిస్టుస్ స్టార్

గ్రామాల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. చర్చిలకు రంగులు వేయించడంతో పాటు విద్యుత్ దీపాల వెలుగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ క్రిస్మస్" స్టార్లను ఏర్పాటు చేశారు. లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జననానికి ప్రతీకగా క్రిస్మస్ స్టార్లను భావిస్తామని బత్తలపల్లికి చెందిన ఎల్ఎఫ్ చర్చి ఫాదర్ సీహెచ్‌పాల్ పేర్కొన్నారు. మహానుభావుని జననంరోజున ఆకాశంలో పెద్దనక్షత్రం కనిపించి, ఏసుక్రీస్తు జననసమాచారాన్ని లోకానికి చాటిందన్నారు. అందుకే క్రీస్తు జననానికి ప్రతీకగా ప్రతి చోటా క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేయడం ఆనవాయితీ అన్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోనూ, ఆర్డీటి ఆసుపత్రిలోనూ, వివిధ గ్రామాల్లోనూ క్రిస్మస్ స్టార్లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. క్రిస్మస్ స్టార్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఆలంకరణలతో మరెంత తేజోవంతంగా కనువిందు చేస్తోంది. గుమ్మల్లకుంట, సంగాల, నెత్తివారంపల్లి, బత్తలపల్లి తదితర గ్రామాల్లో కూడా క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాలలో గురువారం జరగనున్న క్రిస్మస్ వేడుకలకు చర్చిలు సిద్ధమయ్యాయి. మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఐదుచర్చిలతోపాటు గుమ్మల్లకుంట,తంబాపురం, నెత్తివారంపల్లి మాల్యవంతం. ముస్తూరు. సంజీవపురం, సంగాల తదితర గ్రామాలలోని క్రైస్తవుల ప్రార్ధన మందిరాలను వేడుకలకు సిద్ధం చేశారు. చర్చిలకు కొత్త రంగులు వేసి రంగుల పేపర్లు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆర్డిటీ ఆసుపత్రిలో కూడా వేడుకలను చేపట్టడానికి సిద్ధం చేశారు.

## క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చిలు

గుత్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త


చర్చిని అలంకరించిన దృశ్యం

క్రైస్తవుల ప్రధాన పండుగ అయిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలల్లోని చర్చిలను ఆకర్షణీయంగా అలంకరించారు. శతాబ్దం పైగా చరిత్ర కలిగిన సిఎస్ఐ టౌన్ చర్చి, ఆర్ఎస్‌లోని రోమన్ క్యాథలిక్ చర్చి, లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న స్వస్థతశాలతో పాటు పలు చర్చిలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కాగా గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

## ఉరి వేసుకొని వివాహిత మహిళ ఆత్మహత్య

**-కుటుంబ కలహాలే కారణమని చెబుతున్న బంధువులు**

**-భర్త, అత్త మామలకు చితకబాదిన మృతురాలి బంధువులు**

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త


ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న కురుబ ఆదిలక్ష్మి , కురుబ ఆదిలక్ష్మి (ఫైల్‌ఫోటో)

ఉరి వేసుకొని వివాహిత మహిళ కురుబ ఆదిలక్ష్మి (40) ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం ఉదయం ఉరవకొండ పట్టణంలోని శివ రామిరెడ్డి కాలనీలో చోటు చేసుకుంది. మృతురాలి తండ్రి ఎర్రిస్వామి పోలీసులకిచ్చిన పిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే...మృతురాలి భర్త, ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న హరిప్రసాద్ మద్యానికి బానిస కావడంతోపాటు మరో మహిళతో సన్నిహితంగా ఉంటుండటంతో అతని భార్య ఆదిలక్ష్మికు మధ్య గత కొంత కాలంగా మనస్పర్థలు ఉన్నాయని సమాచారం. భర్తలో మార్పు రాకపోవడంతో ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆదిలక్ష్మి ఇంటి పైకపుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె కొడుకు స్థానికులు సహాయంలో ఆమెను కిందకు దించగా అప్పటికే మృతి చెందిందని సమాచారం. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలికి వివాహితురాలైన కుమార్తె, డిగ్రీ మోదటి సంవత్సరం చదువుతున్న కొడుకు ఉన్నారు. ఆదిలక్ష్మి ఉరి వేసుకొని మృతి చెందిన విషయం తెలియగానే ఆమె బంధువులు పెద్దఎత్తున ఇంటివద్దకు చేరుకొని మృతురాలి భర్తతోపాటు అత్తమామలను చితకబాదడం విశేషం. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని శవ పరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ముస్లిం సమైక్యవేదిక...జిల్లా అధ్యక్షులుగా మల్లాపల్లి షంషుద్దీన్

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త


జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన షంషుద్దీన్

ముస్లిం సమైక్యవేదిక సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా గోరంట్ల మండలంలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన షంషుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశం కల్పించిన ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అన్వర్, అలాగే మహిళా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మక్బూల్‌జాన్, ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి నజీర్‌బాషాలతో పాటు సత్యసాయి జిల్లా శామీర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముస్లిం హక్కులను కాపాడుకుంటూ ఇతర వర్గాల వారికి అండగా నిలుస్తూ నాకు ఇచ్చిన ఈ పదవికి గౌరవం పెంచుతానన్నారు. సత్యసాయి జిల్లాలో ముస్లిం సమైక్యవేదిక సంఘానికి మంచి పేరు వచ్చేలాగా కృషి చేస్తానని ప్రతి సభ్యులను గౌరవిస్తూ ముస్లిం హక్కులను కాపాడుకుంటూ కృషి చేస్తానన్నారు. ముస్లిం సమైక్యవేదిక ఏ పార్టీకి వ్యతిరేకం కాదని ఏ పార్టీకి అనుకూలం కాదని భారతదేశ సమగ్రతను కాపాడుకుంటూ దేశ శ్రేయస్సు కోసం సమాజ శ్రేయస్సు కోసం ముస్లిం సమైక్యవేదిక కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

## ఎంపిటిసి ఓబుల్‌రెడ్డి, జయచంద్రారెడ్డి పడిగి ఫ్యామిలీ...వేమారెడ్డి విగ్రహానికి విరాళం

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త


విరాళాన్ని అందజేస్తున్న దాతలు ఓబుల్‌రెడ్డి, జయచంద్రారెడ్డి

మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జయచంద్రారెడ్డి, ఎంపిటిసి ఓబుల్‌రెడ్డిలు గోరంట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న యోగివేమన విగ్రహానికి గాను తమ వంతు బాధ్యతగా 10,116 రూపాయల విరాళాన్ని రెడ్డి సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే కూడలిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న యోగి వేమన విగ్రహం స్థలం వద్ద బుధవారం రెడ్డి సంఘం నాయకులకు దాతలు ఎంపిటిసి ఓబుల్‌రెడ్డి, జయచంద్రారెడ్డి చేతుల మీదుగా విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సంఘం నాయకులు అభినందించారు.

## పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు

బత్తలపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించి ఆ స్థానంలోవిబిజిఆర్‌ఎంజి(వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్(గ్రామీణ్) యాక్ట్2025 గురించి ప్రజలకు అవగాహ కల్పించేందుకు ప్రత్యేక గ్రామసభలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జ్ ఏపీఓ అశోక్కుమార్రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం మండలంలోని 13 గ్రామ పంచాయతీలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విబిజిఆర్‌ఎంజి సిబ్బంది. ఉపాధి శ్రామికులు. శ్రమశక్తి సంఘాల సభ్యులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## దామరోడ్డు అయ్యప్ప ఆలయం హుండీ ఆదాయం రూ.1.55 లక్షలు

**- గురుస్వామి, ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కింపు**

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త


హుండీ లెక్కింపులో ఆలయ నిర్వాహకులు

గోరంట్ల పట్టణంలోని దామర రోడ్డు సరస్వతీ విద్యామందిరం వద్ద గల అయ్యప్పస్వామి ఆలయంలోని ధర్మ హుండీని బుధవారం ఆలయ నిర్వాహకులు లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులు, ఆలయ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గుడిసె నాగరాజు, మణి, చాకలి రంగా, సతీష్, పాల శ్రీనివాసులు, లోకేష్ తదితరుల నేతృతంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఏడాది మొదటి లెక్కింపు చేపట్టామని ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో 1.55 లక్షలు ఆలయానికి ఆదాయం లభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పురం పార్లమెంట్‌లో... మాజీ సర్పంచులకు రెండు బెర్తులు

**- టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా కమ్మవారిపల్లి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శిగా జీనం నరేష్ ఎంపిక**

**- మంత్రి సవితమ్మ చొరవతో కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ**

గోరంట్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త


జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సుధాకర్‌రెడ్డి


జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన జీనం నరేష్

తెలుగుదేశం పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన కేడర్‌కు తప్పక ప్రతిఫలం లభిస్తుందని కార్యకర్తే పార్టీకి వెన్నుముక అని మంత్రి సవితమ్మ గతంలో చెప్పిన విధంగా పార్టీ నాయకత్వానికి ప్రాధాన్యతనిస్తూ ఏకంగా తెలుగుదేశం పార్టీ జిల్లా (పార్లమెంట్) కమిటీలో గోరంట్ల మండలానికి అగ్రపీఠం వేస్తూ పదవులు ఇవ్వడంపై గోరంట్ల మండల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతున్నాయి. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయిన నూతన పార్లమెంట్ కమిటీల్లో హిందూపురం పార్లమెంట్ కమిటీలోకి గోరంట్ల మండలం నుంచి ఇద్దరు ప్రముఖ లీడర్లకు అవకాశం ఉంది. మంత్రి సవితమ్మ చేసిన కృషి అని పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**గోరంట్ల మండలానికి దక్కిన రెండు అగ్ర పదవులు :** గోరంట్ల మండలంలోని కోటకమ్మవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డికి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మండలంలోని పులేరు పంచాయతీ పరిధిలోని జీనంవాండ్లపల్లి గ్రామానికి చెందిన పులేరు మాజీ సర్పంచు, మండల పార్టీ సీనియర్ నాయకులు జీనం నరేష్‌ను జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అభివృద్ధికి వెన్నుముక లాంటి పార్లమెంట్ స్థానం దక్కడంపై ఇటు సుధాకర్‌రెడ్డి, అటు జీనం నరేష్ ఆనందం వ్యక్తం చేస్తూ తమ ఎంపికకు సహకరించిన మంత్రి సవితమ్మకు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు, జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం మరింతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## యోగివేమన విగ్రహ ప్రతిష్టకు గంగంపల్లి గంగాపల్లి ఫ్యామిలి రూ,2,10,116 విరాళం

గోరంట్ల డిసెంబర్ 24 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న భూమి రెడ్డి.

గోరంట్ల పట్టణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా శ్రీయోగి వేమన విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ట కోసం గోరంట్ల మండలం ఎగువ గంగంపల్లి పంచాయతీకి చెందిన గంగాపల్లి భూమిరెడ్డి కీర్తిశేషులు లక్ష్మి దేవమ్మ, కీర్తిశేషులు నరసింహారెడ్డి, కీర్తిశేషులు గిరిజమ్మ వారి కుమారులు గంగాపల్లి రామిరెడ్డి.రాజేంద్రరెడ్డి. రవింద్రారెడ్డి ద్వారా 2,10,116/రూపాయలు (రెండులక్ష ల పది వేల నూట పదహారు రూపాయలు) విరాళం ఇవ్వడం జరిగింది. వారికి రెడ్డి సంఘం తరుపున ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## 26న వీబీ-జీ రామ్ జీ చట్టంపై అవగాహన గ్రామసభలు

**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ, డిసెంబరు 24 ప్రభాతవార్త

వికసిత్ భారత్ రోజ్‌గార్, అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం (వీబీ-జీ రామ్ జీ చట్టం 2025) పై అవగాహన కల్పించడానికిగాను ఈనెల 26వ తేదీన శుక్రవారం మండల వ్యాప్తంగా గ్రామసభలు జరుగుతాయని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్, పరిపాలన అధికారి కె.శంకర్, ఉపాధి హామీ ఏపీవో జి.సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు చారిత్రాత్మకమైన కొత్త చట్టాన్ని ఆమోదించిందని ఇప్పటివరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో అమలులోకి వస్తోందన్నారు. గ్రామీణ ఉపాధిని బలోపేతం చేయడం, జీవనోపాధిని వైవిధ్యపరచడం, సామాజిక-ఆర్థిక సాధికారణ పెంపొందించడం చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ చట్టంపై అవగాహన కల్పించడానికిగాను ప్రతి పంచాయతీలోనూ గ్రామసభలు జరుగుతాయని గ్రామ ప్రజలు, కూలీలు, మహిళలు, ఎస్సీ/ఎస్టీ, బీసీ వర్గాలవారు పాల్గొనాలని వారు కోరారు.

## ఐక్యమత్యమే హిందువులకు మహాబలం.


మాట్లాడుతున్న దత్తానం దగిరి స్వామీజీ

కనగానపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అతకల్లపట్నం మల్లేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో బుధవారం హిందూ సమ్మేళన సమావేశం నిర్వహించారు. పూజారి మాలగొండ శంకరయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోన కన్వ ఆశ్రమం నిర్వాహకులు శ్రీ దత్త నందగిరి స్వామీజీ విచ్చేసి మాట్లాడుతూ అన్ని మతాల కన్నా ప్రాచీనమైన మతం హిందూ మతం భారతదేశంలో మనం హిందువుగా పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని మనము పుట్టడం లోనే హిందువుగా పుట్టి ఎవరి మాటలు విని మతమార్పిడి కావలసిన అవసరం లేదని మన హిందూ గ్రంథం భగవద్గీత అనేక గ్రంథాలు భక్తి భావంతో అలాగే ఇరుగుపొరుగు వారికి సహాయపడే విధంగా మన హిందూ రచనలు ఉన్నాయని ఇలాంటివి ఉన్న గొప్ప మతం మన హిందూ మతం అని మన సాంప్రదాయం మన కట్టుబొట్టు, కట్టుబాట్లు ఇతర దేశాలకు ఆదర్శమని ఆయన అన్నారు. హిందువులంతా ఐక్యమత్యంతో ఉంటే ఏ ఇతర మతాలు మనల్ని విడదీయలేవని అన్నారు. అనంతరం భజన బృందాలు భక్తి పాటలు ఆలపించి భజనలు చేశారు. అలాగే వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వి హెచ్ పీ ప్రాంత సత్సంగ్ ప్రముఖ్ దూలప్ప, ఆర్ఎస్ఎస్ నాయకులు నర్సంపల్లి ఆదినారాయణ, ఎస్ ఎస్ ఎఫ్ నాయకులు బిల్లే ఆదినారాయణ, హిందూ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

03ATP24_03ATP24.qxd 25-12-2025 AM 12:04 Page 1



## .కల్లూరు ఎస్సి కాలనీలో ఇంటింటి చెత్త సేకరణపై డీపీఓ తనిఖీ..

గార్లదిన్నె, డిసెంబర్ 24,ప్రభాతవార్త: గార్లదిన్నె మండలంలోని కల్లూరు ఎస్సి కాలనీలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటి చెత్త సేకరణ ఎలా జరుగ ుతున్నదీ తెలుసుకునేందుకు ఆయనే స్వయంగా ఇళ్లకు వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకున్నారు .ప్రజలు మాట్లాడుతూ రెండు రోజులకు ఒకసారి ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరుగుతోందని అధికారికి తెలిపారు. అలాగే కాలనీలో నీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకురాగా, దీనిపై వెంటనే స్పందించిన డీపీఓ నాగరాజు నాయుడు పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డికి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా కల్లూరులోని వాణిజ్య రూముల యజమానులు తప్పనిసరిగా పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు...



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు.

## జల్ అర్పణ్ దివస్ (రంగోలీ) కార్యక్రమం

గార్లదిన్నె, డిసెంబర్ 24,ప్రభాత వార్త: గార్లదిన్నె మండలంలోని ఓబులాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ మరియు ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ఆదేశాల మేరకు హర్ ఘర్ జల్ పథకం కింద శుక్రవారం జల్ అర్పణ్ దివస్ (రంగోలీ) కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ కల్పనపై అవగాహన కల్పించారు. తాగునీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ అవసరా న్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలీ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామ సర్పంచ్ వి. సుబ్బమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ లక్ష్మణ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రతిభ, లోకేష్, ఎంఆర్‌సీ అనురాధ, పంచాయతీ కార్యదర్శి వలి తదితరులు పాల్గొన్నారు..



హర్ ఘర్ జల్ పథకం కింద నిర్వహించిన జల్ అర్పణ్ దివస్ (రంగోలీ)..

## ఉత్తమ ఏ డి ఏ లకు సన్మానం

అనంతపురం రూరల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: అనంతపురంలో నిర్వహించిన జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ఏడీఏలుగా ఎంపికైన అనంతపురం ఏడిఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్,కదిరి ఏడిఏ సనావుల్ల,ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ లను జె డి ఏ ఉమామహేశ్వరమ్మ, జై కిసాన్ అధికా రులు వారిని శాలువా కప్పి, మెమొరాండం అందజేసి ఘనంగా సన్మానం చేశారు.



ఉత్తమ ఏడీఏలను సన్మానిస్తున్న దృశ్యం.

## జిల్లాలోని దైవ సేవకులకు, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు.

### జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని దైవ సేవకులకు, అదేవిధంగా ప్రజలకు అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని అనంత జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు తెలిపారు. ఈ క్రిస్మస్ పండుగ దైవ సేవకులు, ఏసుక్రీస్తు ప్రభువును నమ్ముకున్న ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.



నెహెమ్యా రెడ్డివారి నాగరాజు

## .కల్లూరు అగ్రహారంలో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం..

గార్లదిన్నె, డిసెంబర్ 24,ప్రభాత వార్త: గార్లదిన్నె మండలంలోని కల్లూరు అగ్రహారం ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి అయ్యప్ప స్వామి గ్రామోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి తరిమెల రోడ్డు వరకు సాగిన ఈ గ్రామోత్సవంలో అయ్యప్ప మాల స్వాములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలతో సుందరంగా అలంకరించిన అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లగా, డప్పులు, మంగళవాయిద్యాల నడుమ భక్తులు జయజయధ్వానాలు చేశారు. గ్రామోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.ఊరేగింపు అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హారతి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంతో కల్లూరు అగ్రహారం గ్రామం భక్తి శ్రద్ధలతో మునిగిపోయింది.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అయ్యప్ప స్వామి.

## జిల్లా స్థాయి పోటీల్లో కదిరి విద్యార్థి ప్రతిభ

కదిరి, డిసెంబర్ 24 ప్రభాతవార్త: హిందూపురం మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఉమ్మడి అనంతపురం జిల్లా రీజనల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌లో కదిరి పాలిటెక్నిక్ విద్యార్థి నక్షత్ర ఉత్తమ ప్రతిభ కనబర్చింది. 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి, అలాగే బ్యాడ్మింటన్‌లో మొదటి బహుమతి గెలిచింది. మొదటి బహుమతి సాధించిన నక్షత్రను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రన్సిపాల్ కె.రమ, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థి నక్షత్ర

## కొనుగోలు చేసే వస్తువులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త కొనుగోలు చేసే వస్తువులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని హ్యూమన్ రైట్స్ వారు తెలియచేశారు. అంత ర్జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివిధ రకాల సరుకులు, దుస్తులు, వస్తువులు తదితర వాటిని కొనుగోలు చేస్తుంటారని కానీ వాటికి సంబంధించిన మ్యానుఫ్యాక్చరింగ్ డేటు. ఎక్స్పైర్ డేటు గమనించకుండా వాడుతూ ఉంటారని అలాంటి వస్తువులు వాడటం వల్ల మనకు గాని మన పిల్లలకు గాని చాలా ఇబ్బందులు ఎదురవుతుంటాయన్నారు.. కొంతమంది వ్యాపారస్తులు అవకతవకలు కూడా చేస్తుంటారన్నారు. ఎలాంటి సమస్య రాకూడదనే ఉద్దేశంతో హ్యూమన్ రైట్స్ వారు ప్రజలందరికీ తగిన అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కనుక ప్రతి ఒక్క వినియోగదారుడు కొనుగోలు చేసే వస్తువులపైన అవగాహన కలిగి ఉండాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెచ్‌ఆర్ఏజే మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, రాష్ట్ర ఉమెన్ ఫోర్ట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ భూమా నాగరాగిణి, రాష్ట్ర కన్వీనర్ గుత్తా భాస్కరనాయుడు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కర్ణకుమార్, రాష్ట్ర స్పోక్ పర్సన్ నాగబాబు, జిల్లా కన్వీనర్ మంగపట్నం శ్రీనివాసులు, ఉమెన్ ఫోర్ట్ వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, మహ బూబ్‌బాషా, రామతులసి, లక్ష్మీదేవి, శంషాద్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న వారు

## మాంటి స్సోరిలో క్రిస్మస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త స్థానిక సంగమేష్‌నగర్, గుత్తిరోడ్డులో గల మాంటిస్సోరి పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని క్రిస్మస్ ఫ్రాలిక్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల కోసం పాఠశాల ప్రాంగణా లను రంగు రంగు బూరలు, నక్షత్రాలు, క్రిస్మస్ చెట్లతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ సి.సూర్య నారాయణరెడ్డి పాల్గొని క్రిస్మస్ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన పాఠశాలలో ప్రీక్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల డైరక్టర్లు ఎం.పి. శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాంగా మేరీ మాత, ఫాదర్ జోసెఫ్, శాంతాక్లాస్, ఏంజెల్, షెపర్డ్ మొదలగు వేషధారణలో వచ్చి అలరించారు. యేసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసారు. తల్లిదం డ్రులు పాల్గొని పిల్లలకు చదువులు మాత్రమే కాకుండ భిన్నత్వంలో ఏకత్వా న్ని తెలిపి అన్నీ మతాల పండుగలు వాటి యొక్క విశిష్టతను తెలియజేస్తున్నదుకు పాఠశాల యమమన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## పదవీ విరమణ శుభాకాంక్షలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయం పులివెందులలో ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాజ మోహన్ రెడ్డి ఇటీవల పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయనను ఆంధ్రప్రదేశ్ వైయస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఓబుళపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు కలిసి దుశ్శాలువ కప్పి, పుష్ప గుచ్ఛమ్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలు కొనియాడారు.



వైఎస్ఆర్ టీఎఫ్ నేతను సన్మానిస్తున్న దృశ్యం

## రాష్ట్ర స్థాయి పోటీలలలో విద్యార్థి ప్రతిభ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త నేషనల్ కన్స్యూమర్ డే (డిసెంబర్ 24వ తేదీ)సందర్భంగా విజయవాడ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీ లలో ఎస్సే రైటింగ్ తెలుగు మీడియం విభాగంలో ఎస్.నాగ మల్లికా ర్జున (9వ తరగతి, శ్రీ ప్రకాశం ము న్సిపల్ హై స్కూల్ తాడిపత్రి) రెం డవ బహుమతి రావటం జరిగి ంది. ఇందుకు కృషి చేసిన గైడ్ టీచర్ వెంకట శివారెడ్డి, ఆ పాఠశాల హెడ్మాస్టర్ సుధాకర్ రావుకి, మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థి నాగ మల్లికార్జునకు అభినందనలు తెలియజేశారు. జిల్లా స్థాయి పోటీలలో నాలుగు విభాగాలలో ప్రథమ స్థానంలో వచ్చిన నలుగురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకువెళ్లిన గైడ్ టీచర్లు సరస్వతి, జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, రాయదుర్గం, వెంకట రమేష్ రాయదుర్గం ఎంఈఓ 2 గార్లకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

# పంచాయతీ కార్మికుల జీతాల కోసం కార్మికులు కలెక్టరేట్ ముట్టడి

కార్మికుల కుటుంబాలను కాళీ చేపిస్తున్నారని, కరెంట్ బిల్లులు చెల్లించలేక ఇంటికున్న కనెక్షన్ అధికారులు కట్ చేసిన తర్వాత గుడ్డిమబ్బులో కార్మికులు ఉంటున్నారని, తక్షణమే కలెక్టర్ గారు జోక్యం చేసుకొని వేతనాలు ఇప్పించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు, అదే రకంగా అనేక ఆదాయం ఉన్న పంచాయతీలలో నైనా పిఎఫ్, ఈఎస్ఐ,సౌకర్యం కల్పించాలని, ప్రతి సంవత్సరం తీసుకోవాల్సిన పోస్ట్ శాంక్షన్లు తీసుకోవాలని, అలా తీసుకొని కార్యదర్శులకు నోటీసులు ఇవ్వాలనికోరారు,పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ తక్షణమే రాజీనామా చేయాలని, ఈ శాఖ గురించి ఏ నాడు చర్చించలేదని, కార్మికుల గురించి పట్టించుకోలేదని, సినిమాలు తీయటానికి సమయం సరిపోతుందని, సినిమాటోగ్రఫీ పదవి తీసుకోవాలని, లేదా సనాతన ధర్మం అంటూ ఊరు వాడ తిరుగుతున్నందున దేవదాయ శాఖతీసుకోవాలని, పంచాయతీరాజ్ శాఖకు అర్హుడు కాదని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఈ జిల్లాఉరవకొండనియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సొంత నియోజకవర్గంలో వజ్రకరూరు పంచాయతీలో,8 నెలలుగా వేతనాలు లేవని,ఇలాగే కార్మికులకు జీతాలు చెల్లించకుండా పనులు చేయించుకుంటా ఉంటే, అవసరమైతే పనులు ఆపివేసి నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరిక చేశారు.. కార్మికులు చేసే ధర్నా దగ్గరికి, జిల్లా (డిపిఒ) పంచాయతీ అధికారి నాగరాజు నాయుడుని పోలీసు వారు పిలిపించారు, డిపిఒ గారికి నాయకులు వినతి పత్రం అందించారు, అనంతరం డిపిఒ మాట్లాడుతూ జీతాలు బకాయి పడిన పంచాయతీల, కార్యదర్శులు అందరికీ,ఈరోజే నోటీసులు పంపిస్తానని, సర్పంచులకు,కూడా మొదట జీతాలు చెల్లించమని ఆదేశాలు ఇస్తామని, పిఎఫ్ సాధ్యమైనంత త్వరగా ఆదాయం ఉన్నపంచాయతీలో అమలు చేయడానికి కృషి చేస్తానని, పోస్ట్ శాంక్షన్లు తీసుకోవడానికి ఎక్కడైనా లంచం అడిగినా, అడ్డుపడిన డైరెక్ట్ గా నా దృష్టికి తీసుకురావాలని, మరి కొన్ని సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు.అనంతరం ధర్నా విరమించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో, సిఐటియు నగర కోశాధికారి ఎన్టీఆర్ శ్రీనివాసులు, ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు ఆజామ్ భాష, గ్రామ పంచాయతీజిల్లా కోశాధికారి నూర్ భాషా, నాయకులు వీరాంజనేయులు, మూర్తి, బాలాజీనాయక్,రామకృష్ణ,సంధ్య బాయ్,నల్లప్ప, కుల్లయమ్మ, ఎర్ర నాగప్ప ,స్వామి, గోపాల్, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, నాగభూషణ, ఆదినారాయణ, సుధాకర్, కదరయ్య, నాగ ముని, నాగేంద్ర ,నరసింహులు, నారాయణస్వామి, నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా కాయల అనిల్‌కుమార్ యాదవ్ నియామకం

శింగనమల, డిసెంబర్ 24 ప్రభాతవార్త మండల పరిధిలోని పెద్ద మట్లగొ ంది గ్రామానికి చెందిన కాయల అనిల్‌కుమార్ యాదవ్ నియామకం టిడిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియ మిస్తూ తెలుగుదేశం పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మె ల్యే బండారు శ్రావణిశ్రీ, పార్లమెంట్ సభ్యు లు అంబికా లక్ష్మినారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, మాజీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి, బండారు రవికుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



కాయల అనిల్ కుమార్ యాదవ్

## జెసి పవన్‌రెడ్డిని కలిసిన టిడిపి యూత్ నాయకుడు చిన్న జలాలపురం సుధాకర్

శింగనమల, డిసెంబర్ 24 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జెసి పవన్‌రెడ్డిని బుధవారం తాడిపత్రిలో ఆయన స్వగృహంలో మండల పరిధిలోని చిన్నజలాలపురం గ్రామానికి చెందిన టిడిపి యూత్ నాయకు డు సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు.



జెసి పవన్ రెడ్డితో చిన్న జలాల పురం సుధాకర్

## వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని సతీష్‌రెడ్డి కలిసిన పూల ప్రసాద్

శింగనమల, డిసెంబర్ 24 ప్రభాతవార్త నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ జాతర కార్యక్రమానికి విచ్చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డిని, వైఎస్ఆర్‌సిపి శింగనమల మండల కన్వీనర్ పూల ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు.



సతీష్‌రెడ్డి తో పూల ప్రసాద్

## విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్ల సేవా గుణం కలిగి ఉండాలి - ఎంఈఓ నరసింహరాజు




మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు




నరసింహరాజును సన్మానిస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు

శింగనమల, డిసెంబర్ 24 ప్రభాతవార్త విద్యార్థులు చదువుతోపాటు సమా జం పట్ల సేవా గుణం కలిగి ఉండాలని ఎంఈఓ నరసింహరాజు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నాయినవారిపల్లి గ్రామంలో ఎస్ఆర్ఐటి కళాశాల(అటా నమస్)కు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-4 విభాగం ఆధ్వర్యంలో ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక ముగింపు శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎస్ఆర్ఐటి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.బాలకృష్ణ, ఎంఈఓ-1 నరసింహరాజు, ఎంఈఓ-2 శివప్రసాద్, గ్రామ సర్పంచు రమణమ్మ, ప్రధానో పాధ్యాయులు బాలనల్లప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు గ్రామస్తులకు కంటి పరీక్ష, యోగ, విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానంపై అవగాహన, స్వచ్ఛభారత్‌లో భాగంగా పాఠశాలకు రంగులువేసి అందంగా ముస్తాబు చేయడం, ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి జూట్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యా ర్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-4 పిఒ డా.సి. లక్ష్మినారాయణ, యూనిట్-3 పిఒ అరవింద్‌బాబు, యూనిట్-2 పిఒ మధుసూధన్, గ్రామస్తులు రామాంజినేయులు, విద్యార్థులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి ఆలయంలో ధనుర్మాసం పూజలు

యల్లనూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త యల్లనూరు మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటరమణస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా ధనుర్మాసం పూజలు జరిగాయి. ఉదయం 5 గంటలకు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకుడు విజయ్‌స్వామి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీలక్ష్మీవెంకటరమణస్వామిని అలంకరించిన దృశ్యం

## అరటితోటలను పరిశీలించిన ఉద్యాన అధికారి

పుట్లూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త పుట్లూరు మండలం సంజీవపురం గ్రామంలో సాగులో వున్న అరటితోటలను నార్పల ఉద్యాన అధికారి నెట్టి కంఠయ్య బుధవారం పరిశీలించారు. ఇందులో భాగంగా అరటి గుత్తుల కవర్లు పెరుగుతున్న అరటి గుత్తులను తెగుళ్ళు, వ్యాధులు, పర్యావరణ నష్టం నుండి రక్షించడంతో పాటు పండ్ల నాణ్యత, దిగుబడిని మెరుగుపరచడానికి ఉపయోగపడుతా యన్నారు. ఎండలో కాలడం లేదా రాలిపోవడం వల్ల వచ్చే మచ్చలను నివారిస్తాయన్నారు. గుత్తుల బరువును 20-30 శాతం గణనీయంగా పెంచుతాయన్నారు. కావున ఉద్యాన శాఖ ద్వారా అరటి కాయలకు కవర్లు వేయడం ద్వారా ఒక ఎకరాకు 10,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గరిష్టంగా 5 ఎకరాల వరకు ఇవ్వడం జరుగుతుందని కావున ఆసక్తి గల రైతులు సమీప రైతు సేవ కేంద్రం లేదా ఉద్యాన అధికారి వారిని 8008374669 సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఒ రామాంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



అరటితోటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి

## టెక్ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రభంజనం

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 24 ప్రభాతవార్త అనంతపురంలో నిర్వహించిన ఐపిజిఎస్ఎం-2025లో టెక్ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా 400 మీటర్ల పరుగుపందెంలో వినోద్ అనే విద్యార్థి 3వ స్థానం, 400, 100 మీటర్ల పరుగుపందెంలో సలీం 3వ స్థానం, 400 ఇంటు 400 ఎంటిఆర్ఎస్‌లో వినోద్, లక్ష్మన్న, వంశీలు 2వ స్థానం, కబడ్డీలో నిరంజన్‌కుమార్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో శ్రీలేఖ 4వ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో శ్రీలేఖ 3వ స్థానం, లాంగ్‌జంప్‌లో శ్రీలేఖ 2వ స్థానం, షాట్‌పుట్‌లో యూన్సీ 4వ స్థానం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు నిహారిక, షాలిని, డైరెక్టర్ నటరాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఈవి సుబ్బారెడ్డి, డిప్లమా ఇన్‌చార్జ్ రఘునాథరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.



: ప్రతిభ చూపిన విద్యార్థులు

## చట్టాలపై అవగాహన కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తాం

### - పామిడి సిఐగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌నాయక్

పామిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త చట్టాలపై అవగాహణ కల్పి స్తూనే శాంతిభద్రల పరిరక్షణకు కృషి చేస్తామని సిఐ శివశంకర్ నాయక్ పేర్కొన్నారు. పామిడి సిఐగా శివశంకర్‌నాయక్ బుధవా రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి పట్టణ పోలీస్‌స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సర్కిల్ సిఐ యుగంధర్ ఉమ్మడి కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్ళినప్పటి నుండి దాదాపు 2 నెలలుగా పోస్టు ఖాళీగా ఉండటం ఈక్రమంలో రోడ్డు ప్రమాదాలు.. ఆకతాయి వీరంగం.. పోలీసులపైనే దాడికి యత్నించటం.. ఇతరత్ర అసాంఘీక కార్యకళాపాలు జరుగుతున్న నేపధ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు ఎట్టకేలకు కడప ఎస్పీలో విధులు నిర్వహిస్తున్న శివశంకర్‌నాయక్‌ను పామిడి సిఐగా నియమించటం గమనార్హం. మండల స్థితిగతులను అవగతం చేసుకుంటూ ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహణ కల్పించి అల్లర్లకు పాల్పడే వారితో పాటు అసాంఘీక శక్తుల ఆఘడాలకు కళ్ళెం వేస్తామని తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలపై తక్షణం స్పందిస్తూ వాటి పరిష్కారానికి పాటుపడుతూనే అసాంఘీక కార్యకళాపాలను నిర్మూలిస్తూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతామని తెలియజేశారు. నేరమయ చరిత్ర కలిగిన వారిపై పోలీస్ నిఘా ఎల్లవేళలా ఉంటుందని ఎవరైనా అల్లర్లను సృష్టిస్తే ఎంతటివారైనప్పటికీ చర్యలు తప్పవని సిఐ శివశంకర్‌నాయక్ హెచ్చరించారు.



సిఐగా బాధ్యతలు చేపడుతున్న శివశంకర్‌నాయక్.

## పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షునిగ బండి ఆదినారాయణ

బుక్కరాయసముద్రం డిశంబర్ 24 ప్రభాతవార్త అనంతపురం జిల్లా పార్లమెంట్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షునిగా బుక్కరాయసముద్రం మండలం, దండు వారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల కన్వీనర్ బండి ఆదినారాయణ ను నియమిస్తూ పార్టీ అదిష్టాన ఉత్తర్వులు జారీచేసింది.. ఈ సందర్భంగ బండి ఆదినారాయణ మాట్లడుతూ నా మీద నమ్మకంతో నాకు ఇంత పెద్ద పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.పార్టీ నియమ నిబంధనలకు లోబడి పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తానని తెలిపారు.



టిడిపి పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షునిగా బండి ఆదినారాయణ

## ద లోటస్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీలో వున్న ద లోటస్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రవీణ, సురేష్‌లు పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ పండుగ విశిష్ట గురించి తెలియచేశారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టివి శిరీష, కె.స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

## 26న శ్రీఅయ్యప్పస్వామి గ్రామోత్సవం

యల్లనూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త యల్లనూరు మండల కేంద్రంలో ఈ నెల 26వతేదీ శుక్రవారం శ్రీఅయ్యప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి గురునారాయణ తెలిపారు. కోడుమూర్తికి వెళ్ళేదారిలో ఉన్న అయ్యపస్వామి ఆలయం వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు అంబులం పూజ నిర్వహించి మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. అలాగే కోలాటాలు నిర్వహించనున్నారు. ఈ గ్రామోత్సవానికి అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని గురుస్వామి గురునారాయణ తెలిపారు.



గురుస్వామి గురునారాయణ

## స్పోర్ట్స్ మీట్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త ఈ నెల 22, 23 తేదీల్లో అనంతపురంలో నిర్వహించిన 28వ ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబర్చి వివిధ విభాగాల్లో మొత్తం 11 పతకాలు సాధించారు. అలాగే అధ్యాపకులు కూడా విశేష ప్రతిభ చూపి ఆరు కప్పులు గెలుచుకున్నారు. వచ్చే నెల చివరలో తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి ఐపిఎస్‌జిఎం పోటీలకు ఆరుగురు విద్యార్థులతో పాటు ఇద్దరు అధ్యాపకులు పాల్గొననున్నట్లు ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డి.ఓబులేష్ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులు, అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివరామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్‌వాడి పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా వున్న 14 అంగన్‌వాడి పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ షాజిదాబేగం తెలిపారు. ఇందులో భాగంగా అంగన్‌వాడి కార్యకర్తల పోస్టులకు సంబంధించి ధర్మాపురం (ఎస్‌సి), చేనేతకాలనీ (ఒసి), వెలమకూరు (ఎస్‌సి), గన్నెవారిపల్లి (ఒసి) కులాలకు కేటాయించడం జరిగిందన్నారు. అంగన్‌వాడి ఆయా పోస్టులకు సంబంధించి గంజికుంటపల్లి (ఒసి), మంగళకాలనీ (బిసి-ఇ), చేనేతకాలనీ-11 (బిసి-బి), ఆసుపత్రిపాలెం-1 (బిసి-డి), ఊరుచింతల (ఎస్‌సి), కేశవరాయునిపేట (ఒసి), చీమలవాగుపల్లి-1 (బిసి-డి), క్రిష్ణాపురం-1 (బిసి-ఇ), వై.ఓబుళాపురం (బిసి-బి), కాసేపల్లి-1 (ఈడబ్ల్యుఎస్) కులాలకు కేటాయించమైందన్నారు. ఆయా పోస్టులకు దరఖాస్తులు చేసుకునే వారు 10వ తరగతి పాసైనవారు అర్హులన్నారు. అలాగే వివాహితులై, స్థానికంగా వుండాలన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అందచేయాలని ఆమె తెలియచేశారు.

